Regd. No.
H. NL. 18
సంపుటి: 55
సంచిక: 43

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

26-10-84
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

# అసెంబ్లీ రద్దు : అన్నగారి భయం - రామోజీరావు ఉపేంద్రుల పోరు?

పరోక్షమైన మంత్రివర్గ విస్తరణ జరిపి, మరికొంతమంది శాసనసభ్యులకు కార్పొరేషన్ అధ్యక్ష పదవులు కట్టబెట్టి శాసనసభను రద్దుచేయడానికి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు సన్నాహాలు చేసుకుంటున్నారు. శాసనసభ రద్దుకు సిఫార్సు చేయడానికి మొన్న అన్ని సన్నాహాలు చేసుకొన్న తర్వాత శాసనసభ్యుల వ్యతిరేకత కారణంగా ముఖ్యమంత్రి వెనక్కి తగ్గారు. ఆఖరు నిముషంలో మనసుమార్చుకొని మంత్రివర్గ విస్తరణ చేగాక ఆ తర్వాత శరవేగంలో సుమారు 40మంది శాసనసభ్యులకు కార్పొరేషన్ అధ్యక్షపదవులను అప్పగించారు. తను బలపరుస్తున్న 144 మంది తెలుగుదేశం శాసనసభ్యులలో సుమారు మూడువంతులమందికి పైగానే అందరికీ ఏదో ఒక రకంగా పదవులిచ్చి సంతృప్తిపరచాలని ముఖ్యమంత్రి యత్నిస్తున్నారు, ఇందుకోసం అవసరమైతే జిల్లాపరిషత్తులను, సహకార కేంద్రబ్యాంకుల అధ్యక్ష పదవులను రద్దుచేసి శాసనసభ్యులకు ఆ పదవులను కట్టబెట్టాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నారు. అయితే ఇందుకు మిత్రపక్షం వారు తీవ్రంగా వ్యతిరేకిస్తుండడంతో ముఖ్యమంత్రి ఏమీచేయలేని అయోమయంలో పడిపోయారు. ఇటువంటి పనిచేస్తే ప్రజాస్వామ్యంపట్ల తనకుగల 'గౌరవం' మరింత వికృతంగా ప్రజల ముందు బయటపడుతుందనే సందేహం కూడా రామారావును వేధిస్తున్నది.

అసలు శాసనసభను రద్దుచేయాలని ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా అనుకోవడంలేదు. శాసనసభను రద్దుచేయించి మళ్ళీజరిగే ఎన్నికలలో 260సీట్లు గెలవాలని ఆయన మనస్సు ఉవ్విళ్ళూరుతున్నప్పటికీ అది ఆచరణలో అంత సులభసాధ్యంకాదని చెడిపికొట్టి ఎదురు తిరిగితే రెంటికీ చెడినరేవడిని అవుతానేమోననే భయంకూడా ఆయనను పీడిస్తున్నది. అయితే వివిధసమస్యలపై

## హైదరాబాదు లేఖ

తనతో కలిసిరాక మిత్రపక్షం చేస్తున్న బెదిరింపులొకవైపు, ఈనాడుపత్రికాధిపతి శ్రీ రామోజీరావు, ఆయన ప్రతినిధిగా తెలుగుదేశంపార్టీలో అధికారం చెలాయిస్తున్న శ్రీ పి. ఉపేంద్ర, ముఖ్యమంత్రికి సన్నిహితుడైన ఒక బి జె పి, నాయకుడు విధానసభను రద్దుచేయాలని అంతర్గతంగా తెస్తున్న ఒత్తిడి మరొకవైపు-వీటన్నిటిని తట్టుకోలేక రద్దుప్రతిపాదనకు ముఖ్యమంత్రి క్రమంగా సుముఖత చూపిస్తున్నట్లు తెలుస్తున్నది.

వాస్తవానికి మంత్రివర్గ విస్తరణ చేసినందుకూడా రామోజీరావుకు యిష్టం లేదని శాసనసభను వెంటనే రద్దుచేయాలని ఆయన పట్టుపడుతున్నారని తెలుస్తున్నది, అసెంబ్లీని రద్దుచేస్తే మధ్యంతర ఎన్నికలను కానీ టిక్కెట్లు యిప్పించి భవిష్యత్తులో తెలుగుదేశంపార్టీని ప్రత్యేకించి శాసనసభ్యులను గుప్పెట్లో పెట్టుకోవాలని ఆయన తాపత్రయపడుతున్నట్లు తెలుస్తున్నది. అయితే రామోజీరావు అభిమతానికి విరుద్ధంగా ఆఖరుక్షణంలో ధైర్యంచాలక రద్దుప్రతిపాదనను వాయిదా వేసి శాసనసభ్యులకు పదవులనంతర్పణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నిమగ్నమైపోయారు. ఆఖరుక్షణంలో రద్దుప్రతిపాదన వాయిదావేయడంవల్ల ముఖ్యమంత్రి చిక్కులలో పడిపోయారని ఈ విధంగా వాయిదా వేసుకోవడం రాజకీయంగా ఒక తప్పిదంగాని ఎం. ఎల్. ఏ.ల దృష్టిలో రామారావు చులకనైపోయారని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అందువల్ల రద్దు ప్రతిపాదనను చేపట్టడం మొదట అనుకొన్నంత సులభంగా ఇప్పుడు చేపట్టడం సాధ్యం కాకపోవచ్చని అంటున్నారు. అయితే ఏదిఏమైనప్పటికీ రద్దుప్రతిపాదన అనివార్యంగా కనిపిస్తున్నది. మంత్రివర్గ విస్తరణ తర్వాతగాని లోక్‌సభ ఎన్నికలు ప్రకటించినప్పుడుగాని శాసనసభ రద్దుకు శ్రీకారంచుట్టడం తథ్యం.

ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సింహపురీయులకు సంతృప్తిని, మధురానుభూతిని
అందించే మధుశాల


BlueFox

బ్లూ ఫాక్స్
( ఎయిర్ కండిషన్డ్ )
బార్ అండ్ రెస్టారెంట్
మద్రాసు బస్టాండ్ - నెల్లూరు ఫోన్ : 5144

27-10-84 తేది ద్వితీయ వార్షికోత్సవం
జరుపుకొంటున్న శుభసందర్భంతో
అభిమానులకు, ప్రోత్సాహకులకు
స్నేహితులకు అందరికీ

మా హృదయపూర్వక శుభాకాంక్షలు

# నీతి నిజాయితీలకు ప్రతీకట ఎన్. సి.!




ముఖ్యమంత్రి రామారావుగారు చేసే కొన్ని కొన్ని పనులు ఎబ్బెట్టుగా వుంటాయి. విశ్వాసంలోవుంచి తాను ముఖ్యమంత్రి అయ్యేందుకు సహాయ పడిన ఎం. ఎల్. ఎ. లకు ఆయన అభినందన పత్రాలపేరుతో యోగ్యతాపత్రాలు ఇచ్చి, లక్షలాది ప్రజలముందు వారి పేటకట్టి వంపారు. ప్రక్కవున్నదే ఆ అభినందనపత్రం చిత్రం. అందు లోని అక్షరాలు వరిగాకనవడకున్నామో లేకో, దానిపాఠం దిగువఇస్తున్నాము.

శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి

తమ్ముడూ!

నీ జీవితం ధన్యం

అయినవారే అధికార వ్యామోహంతో; పదవీ కాంక్షతో కానివారుగామారి నన్ను వెన్నుపోటు పొడివినప్పుడు ఆత్మబంధువుగా ఆదుకొని నన్ను 'అన్నా' అనిపిలిచే పిలుపుకు సరైన నిర్వచనం యిచ్చావు. అవకాశ్కాలంలో రావటగా నిలిచావు. కళ్ళిపోయిన ఈ నాటి రాజకీయ వాతావరణంలో నీతికి, నిజాయితీకి ప్రతీకగా నిలిచే ఆదర్శమూర్తులు వున్నారని నిరూపించావు. నీ రుణం నేను తీర్చుకోలేను, గుండెను పిండి కృతజ్ఞతా శీస్సులు అందిస్తున్నాను

సర్వదా సర్వథా నా శుభాకాంక్షలు

హైదరాబాదు — అన్న

20-9-84 — ఎన్.టి. రామారావు

ఇదీ ఆ పత్రం పాఠం. పేరు అభినందన అన్నారుకాని, అంతపెద్ద అన్న ఇంతచిన్న తమ్ముడిని అభినందించడమా? అందుకే ఆశీస్సులు అంద జేశారు; దీవించలేరు, నయం!

కొందరివిషయంలో అభినందన లకు ఎంతైనా అర్హులు. కాని నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మాత్రం అయోగ్యతాపత్రం ఏదైనా వుంటే, అవకాశవాద పత్రం ఏదైనా వుంటే దానికి అర్హుడవు తాడుకాని, అభినందన పత్రానికికాదు.

## అన్నగారు యోగ్యతాపత్రం ఇవ్వడం- తమ్ముడు తగుదునమ్మాంటూ పుచ్చుకోవడం వహ్వా! ఎంత భేషుగ్గా వుందండీ!

పత్రం సార్థకం: అందులోని పెద్దపెద్ద పదాలకు వాడు అర్హుడు. మంత్రి శ్రీనివాసులు రెడ్డి, పానిరెడ్డి, తంత్రిపికూడా తిరస్కరించి నిలబడిన ఆనం రామనారాయణరెడ్డి వంటివారు ఈ యోగ్యతాపత్రా అటువంటి చంద్రశేఖరరెడ్డికికూడా అన్నగారు అభినందన పత్రం ఇవ్వడం, ఆ పత్రాన్ని తమ్ముడుగారు జిరాక్సు కాపీలు తీయించి పంచుకోవడం ఎంత

—తరువాయి 10 వ పేజీలో

### "పెళ్ళకూరు ఏడీ?"

"పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారేరి నెల్లూరులో లేరా? దేశాంతరమేమైనా పోయివున్నారా? ప్రతినెల కాంగ్రెస్ సమావేశం జరుగుతుంటే, కాంగ్రెస్ భవన నిర్మాణంగురించిచర్చింపబడుతుంటే, రాజకీయపరిణామం మంచిచెడ్డలు చర్చింపబడుతుంటే, ఉదయగిరి మొదలు సూళ్ళూరుపేట వరకు అన్నితాలూకాల నుండి ప్రతి సమావేశానికి కాంగ్రెస్ వాదులు వచ్చిపాల్గొంటుంటే నెల్లూరులో వుంటే పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారు కలికానికి కూడా కనపడరు కారణ మేమంటి?"

ప్రతిసారి ప్రతిఒక్కరినోట వినబడుతున్న ప్రశ్నఇది. నాకూ తెలియదు; నాకు ఆయనదర్శనమై చాలకాలమైంది, ఎప్పుడైనా హైదరాబాదుకు పోయివస్తున్నారేమోకాని, రామచంద్రారెడ్డిగారు వ్యగ్రామంలోనే వుంటున్నారు. ఆయన విదేశాలకుపోయాడనుకోడానికికూడా వీలులేదు; ఎ. వి. వర్తమానం హోం మంత్రి. వీటి కాంగ మంత్రిగారు, అందువల్ల ఆయన దేశాంతరం పోయివుంటాడనుకోవడం పొరపాటు. రామచంద్రారెడ్డిగారు రాక పోవడానికి నేనూహించేకారణాలు కొన్ని వున్నాయి. ఆయనకంటే పెద్దనాయకులెవరూ నెల్లూరుకు రాలేదు; పెద్దనాయకులొచ్చినపుడు ఏనాడూ ఆయన దర్శనమివ్వకుండా పోలేదు; వభలలో పాల్గొనకుండా పోలేదు. రెండవది. ఎన్నికలు గిన్నికలవంటి హడావిడులేమీలేవు. మూడవది. తాను కాంగ్రెస్ భవన నిర్మాణంకొరకు నిధిసేకరణవంటి కృషి జరిపినా పేరు జనార్దనరెడ్డిదే అవుతుంది; తన శ్రమ వృధా అవుతుంది. పెళ్ళకూరు అజ్ఞాతానికి ఇటువంటి అభిప్రాయాలే కారణాలుగా వుంటాయని నా వూహ.

ఇంకోకారణమూ కనపడక ఈవిధంగా వూహించవలసివస్తున్నది. అంతేకాని ఏవో దురుద్దేశ్యాలు అంటగట్టడం నా వుద్దేశ్యంకాదు. పొరపాటుగా ఆయనకు అటువంటి అభిప్రాయం ఏర్పడితే శంతవ్యుడను, విశ్లేషణగా అవిధంగా వూహించడంలేదు, ఎన్నిక సమితినుండి కాంగ్రెస్ భవననిధికి ఇంతో ఇంతో తెచ్చి కడుతున్నారు; కోవూరు సమితినుండి చిల్లిగవ్వలేదు. బ్లాక్ కాంగ్రెస్ కమిటీకి రామచంద్రారెడ్డిగారు సూచించిన శ్రీ దవనం వెంకటేశ్వర్లు అధ్యక్షుడుగా నియమింపబడినారు. ఆయనా ఒక్క సమావేశానికైనా వచ్చినపాపానపోలేదు. ఈవిధంగా ఆయనవైపునుండి సహాయ నిరాకరణపై ఖరి ద్యోతకమవుతున్నదని వూహించడం పొరపాటవుతుందా? రామచంద్రారెడ్డిగారూ! రాష్ట్రంలో కాంగ్రెస్ అరణ్యవాసంలోవుంది. ఇటువంటి క్లిష్టసమయంలోనైనా తత్వాలను వీడి సమైకంగా పనిచేయడం వుచితంకాదా?

ఎ. బి. వి. పి. కి

### ఇది పాడిగాదు!

18 తేది జిల్లాపరిషత్తు సమావేశం జరుగుతున్నసమయంలో దాదాపు రెండు వందలమంది విద్యార్థులు నినాదాలు వ్రాసిన అట్టలతోటి హాల్లోదూరి గంతకగోలచేశారట; కొన్నిక్షణాలపాటు భయోత్పాతం కల్గించారట, ఇంతకూ వారి ప్రదర్శనం ఆనం భక్తవత్సలరెడ్డిగారికి వ్యతిరేకంగా: వి. ఆర్. కాలేజి మేనేజిమెంటు వ్యతిరేకంగానట. పాపత్తు మంత్రి శ్రీనివాసులురెడ్డిగారి సమక్షంలో జరిగిందీకథన.

విద్యార్థులు ప్రదర్శనం చేయవచ్చు; నినాదాలివ్వవచ్చు. వి. ఆర్. కాలేజి మేనేజిమెంటు-ఎ బి. వి. పి. విద్యార్థులకు కొంతకాలంగాగొడవజరుగుతున్నాయి: వైషమ్యం సాగుతున్నది. వి. ఆర్. కాలేజి మేనేజిమెంటు స్వాతంత్ర్యపురాతు పట్టుకున్న రామసుబ్రహ్మణ్యం వివాదాస్పదుడై పోయాడు; అతనంటే వ్యతిరేకత ప్రబలిపోయింది. ఆ వ్యతిరేకతంతా కమిటీ ప్రెసిడెంటు, కరస్పాండెంట్లమీద ప్రతిబింబిస్తున్నారు. ఈ వాస్తవాన్ని వారు గమనించలేకున్నారు.

కాని ఆందోళనకు, ప్రదర్శనకు అదా సమయము? అదా స్థలము? విద్యార్థిదశలో పాటించవలసిన క్రమశిక్షణ ఇదా? భారతీయ సభ్యత సంస్కారాలు ఇవా? పెద్దవారు నేర్పవలసిన పాఠాలివా? దేవి

—తరువాయి 8వ పేజీలో


## పినాకినీ తీరం


### ఫైర్ క్లే Fire Clay


గూడూరుకు దగ్గర మా మైన్‌లో నూటికి 38 పాళ్ళ అల్యూమినా 33% $Al_2O_3$ వున్న ఫైర్ క్లే (Fire Clay) లభించుచున్నది. కావలసినవారు మాతో వారం రోజుల్లో సంప్రదించండి.

Engr. CHANDRASEKHAR
Abhishak Associates
పి. ఎ. ఎం గ్రౌండ్స్, జిల్లాకోర్టు ప్రక్కన, నెల్లూరు.

PHILIPS



మూడు బ్యాండ్ల 'ఫిలిప్స్' రేడియో
అథరైజుడు డీలర్లు :
సాయినాథ అండ్ కంపెనీ
ESTD. 1939 నెల్లూరు ఫోన్ : 5078







నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా ఇందుపూరు గ్రామంలో 2-11-84 తేది రాత్రి 1-30 ము॥ 2-30 గంటలలోగా జగదీశ్వర, జగజ్జనని పరివార సహిత నూతన ప్రతిష్ఠా కార్యక్రమము తదుపరి 3-11-84 తేది ఉదయం 10-30-11-30 గంటలమధ్య మూర్తి కల్యాణం వైభవముగా జరుగును భక్తులెల్లరు పై కార్యక్రమములో పాల్గొని దేవీకృపకు పాత్రులగుదురని కోరుచున్నాము

# వదంతులతో జనం వణికి చస్తున్నారు!

వరుసగా పది, పదకొండు రోజుల నుంచి బందిపోట్లు సాగించిన మారణకాండ కల్గించిన భయోత్పాతం నుండి నెల్లూరుజిల్లా ప్రజలు నెమ్మదిగా కోలుకుంటుండగానే, ఆసుపత్రి సమీపంలో భయంకరంగా ఉన్న ఆ ఆమాయకుల మృతదేహాలు; వారు చిత్రహింసలకు గురికాబడిన విధం కళ్ళకు కట్టినట్లు; బాధ్యత లేకుండా మనిషిని విలువ లేని వస్తువుగా వంచించి బందిపోట్లు విహారం ప్రజల మనస్సుల్లో చెరగని ముద్రవేశాయి.

కళ్ళు తెరచినా కళ్ళుమూసినా వారికి ఆ దృశ్యాలే కనబడుతున్నాయి. అందువల్లే అరోజునుండి ప్రొద్దువాలితే బయటకు పోవడానికి భయపడుతున్నారు: చీకటి పడితే ఇళ్ళనుండి కదలడం లేదు. దారిన పోతుంటే తాటాకు కదిలినా, గాలికి చెట్లకొమ్మలు ఊగినా బందిపోట్లేమోనని బెదిరిపోతున్నారు. స్కూటర్లు, సైకిళ్ళవాళ్ళు ఏసుగిరోడ్లగా, సూర్యుని తోటే గూటికి చేరుకుంటున్నారు. రాత్రి పూట చిన్న చప్పుడైనా గాభరాపడుతున్నారు. భయకంపిత వాతావరణం దట్టంగా అలుముకొనిపోయివుంది.

ఇంకో పుకార్లూ ఎక్కువయ్యాయి. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా దానికి కాస్త హంగు తొడిగి పెద్దదిచేసి,

> అడుగో పులి అంటే
> ఇదుగో తోక అన్నట్టు,
> ఎక్కడ ఏ చిన్న
> సంఘటన జరిగినా
> అది బందిపోట్ల
> ఘాతుకమేనని
> భయపడిపోతున్నారు!

స్వల్పంగా చిత్రించి విచిత్రాలు తెలిసికొంటూ చెప్పుకొంటున్నారు; ఆ మాటలు వదంతులు నుడిగాలులై ప్రజలను చుట్టుముట్టుతున్నాయి. మంగళ, బుధవారాల్లో నెల్లూరు, చుట్టుప్రక్క ప్రాంతాల ఒక పెద్ద వదంతి వ్యాపించిపోయింది. నెల్లూరుకు 6 కి. మీ. దూరంలో ఏడు మైళ్ళలో కొడవలూరుకు దగ్గర ట్రంకురోడ్డు ప్రక్కనున్న ఎ.పి.ఎస్.పి. గోడవున్లలో బందిపోట్లు ఇద్దరిని చంపివేసి, ఒకరిని తీవ్రంగా గాయపరచి, ప్రక్క అడవిలోకి పారిపోయారని, ప్రజలు, పోలీసులు ఆ అడవిని చుట్టుముట్టి వున్నారని, అయినా బందిపోట్లు అంతులేరని వదంతి దుమారమయింది. ఈ పుకారు వ్యాపించిన తర్వాత రెండు రోజుల దాకా ఆ దారిన పోవడానికి కూడా ప్రజలు భయపడిపోయారనుకోండి. పిడుగు లాంటి నిజం వార్త ఇది. అక్కడ గోడౌన్లవద్దవున్న వాచ్‌మాన్‌మీద ఒక రాయి పడిందట. అదేమిటో తెలుసుకుందామంటే మరొక రాయి పడిందట; దాంతో రాయి విసిరిన వ్యక్తిని తరిమిపట్టుకున్నారట. ఇంతలో ఆ దొంగకు సంబంధించిన మరొక ముగ్గురువచ్చి వాచ్‌మాన్‌ను తరిమికొట్టి, ఆ దొంగను రక్షించి పారిపోయారని తెలిసింది. ఈ స్వల్ప విషయం బందిపోట్ల ఘాతుకంగా చిత్రిక

—కొనసాగింపు 7 వ పేజీలో

# చెరువు దుస్థితి చెప్పుకోబోతే 'గెటౌట్' అన్నదా ఇక సమాధానం?

ఆత్మకూరు తాలూకాకు చెందిన అనంతసాగరం రైతులు ఇటీవల కావలి ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వద్దకు వెళ్ళి తమగోడు వెళ్ళబోసుకోబోతే ఆయన సావధానంగా వినిపించుకోలేదు. వాళ్ళమీద విరుచుకపడ్డారట. దర్శాకావు చెరువుపల్లి, ఇనగలూరు వగైరా గ్రామాల చెరువుల మరమ్మతుల విషయం చెప్పుకోవడానికి వాళ్ళు వెళ్ళారట. ఆ చెరువులు ఏ బెదారు సంవత్సరాల్లో తెగిపోగా, ఇంతవరకూ వాటి మరమ్మత్తుచేసిన దిక్కులేదు. ఎవరికి మొరపెట్టుకోవాల్నో ఎవరిద్వారా అధికారులకు విన్నవించుకోవాల్నో తెలియక ఆత్మకూరు రైతులు అయోమయావస్థలో వున్నారు. కావన సమస్యకు చెప్పుకొందామంటే ఆయన 'అంతర్జాతీయ క్రీడా' వ్యవహారాల సామాన్యులకు అందుబాటు కావడంలేదు. మరి ఇటీవలి పరిణామాలతర్వాత ఆయన ఆత్మకూరువైపు మొహం కూడా పెట్టలేదట.

ఏమిచెయ్యాలో దిక్కుతోచని రైతులు కలెక్టరు కామే కావలి ఇ.ఇ. వద్దకు రాయబారం వెళ్ళారట. ఆయనగారు తమగోడు పూర్తిగనైనా వినకుండా తమతో అమానుషంగా మాట్లాడినారని; 'గెటౌట్' అంటూ విరుచుకపడ్డాడని ఆ రైతులు ఫిర్యాదుచేస్తున్నారు.

ఆ రైతులు మరొక ఫిర్యాదుకూడా చేస్తున్నారు. ఆరునెలల క్రితం గండ్లు పడిన చిన్న పల్లె వగైరా చెరువులు మరమ్మతుచేయించే గతిలేకపోయినా, సెప్టెంబరులో కురిసిన వర్షాలకు ఉదయగిరి తాలూకాలో తెగినచెరువుల మరమ్మతు మాత్రం జోరుగాసాగుతున్నదని, టెండర్లు కూడా లేకుండా నామినేషన్లమీద పనులు పందేరంచేస్తున్నారని, ఎం. ఎల్. ఏ. వెంకయ్యనాయుడు బిట్రవల్లి కావలి ఇ.ఇ. ఉదయగిరి మరమ్మతులకు అత్యధిక ప్రాధాన్యత యిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. ఇరిగేషన్ శాఖలో ఈ పక్షపాతవైఖరిని గూర్చి పెద్దయెత్తున దర్యాప్తు జరగాలనికూడా వారు కోరుతున్నారు.

ఇందులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గార్నికూడా తప్పుపట్టలేము. వెంకయ్యనాయుడు నోరుగల్గిన శాసనసభ్యుడు. ఆయన చెప్పినట్లు చేయకుంటే, కోరిన పనులు మంజూరు చేయకుంటే, అందరికంటే ఎక్కువగా ఆయన నియోజకవర్గానికి వర్గింపకపోతే, ఆయనధాటికి అధికారులు తట్టుకోలేరు. ట్రాన్స్‌ఫర్ వరకే అయితే పర్వాలేదు; ఇంకా పెద్దచిక్కులు కూడా వస్తాయని అధికారులు భయపడుతున్నారు. అందువల్ల ఉదయగిరి తాలూకాలో చెరువులకు గండ్లుపడినా పడ

## స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

### మనుబోలు

ఇందువలన యావన్మందికి తెలియ జేయడమేమనగా ఈ క్రింద తెలుపబడిన నెంబర్లుగలవారు వ్యక్తులు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మనుబోలు వారివద్ద బంగారునగలపై అప్పుతీసుకొని ఇంతవరకు చెల్లించనందున 30-10-84 తేది మధ్యాహ్నం 1-00 మొదలు బ్యాంకు ఆవరణము నందు బహిరంగవేలము ద్వారా విక్రయించబడును. వేలమునందు కలుగు కష్టనష్టములకు బ్యాంకువారు బాధ్యులుకారు. మిగతా వివరములు బ్యాంకు పనిచేయు సమయమునందు తెలుసుకొనవచ్చును.

Agl. 3 757, 766, 794, 852, 862, 879, 886, 918, 940, 965, 980, 990, 992, 996, 1000, 1024, 1031, 1034, 1048, 1063 1080, 1086, 1098, 1138, 1161, 1212, 1221, 1235, 1240, 1158,

బ్రాంచి మేనేజరు

కున్నా మరమ్మతులు జరిగిపోతున్నాయి. మరి ఆత్మకూరును గూర్చి అడిగే దిక్కేది? అదీ అలుసు.

### నాయుడుపేట దొంగలారీ దొరికిపోయింది!

దాదాపు సంవత్సరంకిందట వెంకటగిరి తాలూకా మోపూరులో అధికారుల కళ్లుగప్పి పారిపోయిన దొంగరవాణాలారీ మొన్న 18 తేది అనుకోకుండా పోలీసులకు దొరికిపోయింది. నాయుడుపేటకు చెందిన టి. రామకృష్ణయ్య అనే వ్యాపారి

## జిల్లావార్తలు

దట. ఆలారీ బియ్యం సరుకు ధాన్యం దొంగతనంగా రవాణాచేస్తుంటే మోపూరులో పట్టుకొని, గ్రామమునసబుకు అప్పగించారట. అధికారులెళ్లాపోగానే డ్రయివరు మునసబుకు అంతుచిక్కకుండా లారీతో వెళ్ళిపోయాడట.

—కొనసాగింపు 7 వ పేజీలో


ఫోన్ : 4666

## H P. గ్యాస్ వినియోగదారులకు

## విజ్ఞప్తి

హిందూస్థాన్ పెట్రోలియం కంపెనీ నుంచి అనివార్యకారణాల వల్ల నెల్లూరు వినియోగదారులకు అవసరమైనన్ని సిలిండర్లు సరఫరా కావడంలేదు. అందువల్ల వినియోగదార్లకు వెనువెంటనే ఇవ్వలేకపోతున్నాము.

వినియోగదారులు బుక్ చేసిన తర్వాత ఆలస్యం లేకుండా రీఫిల్ ఇచ్చేందుకు ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు చేయుచున్నాము. వినియోగదారులు మా నిస్సహాయ స్థితిని అర్థంచేసికొని ఈ అసౌకర్యానికి మన్నించి, మాతో సహకరించవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

## డి. కె. ఏజన్సీస్

H.P. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు


దర్గామిట్ట - నెల్లూరు.



## "సూపర్ వాష్" వాషింగ్ మెషీన్లకు - డీలర్లు/డిస్ట్రిబ్యూటర్లు కావలెను

'సూపర్ వాష్' ప్రత్యేకత

1. 5 సంవత్సరముల గ్యారంటీకల ఫైబర్ బాడీ
2. అతి తక్కువ బరువు
3. లీక్ ప్రూఫ్, రస్ట్ ప్రూఫ్.
4. ప్రపంచ ఖ్యాతిగాంచిన క్రాంప్టన్ మోటారు.
5. జపాన్‌వారి ఆటోమాటిక్ టైమర్.




మార్కెట్ చేయువారు :

ఫిబ్‌సన్స్ మార్కెటింగ్ (ప్రై.) లి.

పి. బి. నెం. 446, గాంధీనగరం,

సూర్యారావుపేట

విజయవాడ - 520 002.




నెల్లూరు ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవ సభలో పో రామస్వామి నెల్లూరు శ్రీరామమూర్తి, కలెక్టరు కుమారి సుజాతారావ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎ. గోపాలకృష్ణ, అఖిలభారత వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు కె. విక్రమరావు.

# వదంతులు

(5వ పేజి తరువాయి)

రిలదజక్రజలను హడలుగొట్టింది. ఈ రెండుమూడురోజుల అనేకాకో. చట్టు ప్రక్కపల్లెల్లో ఏ అర్ధకు తలుపుకున్నా ఇదేమాట. ఇదేచర్చ! అంటే ప్రజలు అంత భయభ్రాంతులై పోయు న్నా రన్నమాట.

బండిపోట్లలో కొంతకు దొరికారని ఒకవార్త; కాని ధృవపడటంలేదు. వరుసగా పాతు దారుణహత్యలకు కారకులైన వెకా ఇల్లా వట్టింది, ప్రజలలో ఆ నమ్మకం ఏర్పడకేలవన్న ఈ భయవిహ్వల వాతావరణం తొలగిపోదు. పోలీస్ అప్రమత్తంగానే వుంది. మాకున్నదేలమంది కావలికకు రాత్రి పెట్రోలింగు జరుగుతున్నది. టవున్‌లో, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల క్రింద రాత్రి గస్తీ కార్యక్రమం జరుగుతున్నది. తీవ్రతరమైన గస్తీద్వారా ప్రజలలో మనస్థైర్యాన్ని కలిగించేంత పోలీస్‌బలగం మనకులేదు; వున్నంతలో శ్రద్ధగా చేస్తున్నారని చెప్ప వచ్చు. అయితే ఎవ్వరైనా విషయం ఏమిటంటే రాత్రి గస్తీలో పోలీస్ విజిల్ వూదుకుంటూ తిరగడం! అంటే రాము వస్తున్నామని "ఎక్కడి దొంగలు అక్కడే" జాగ్రత్తపడమని హెచ్చరించడమా అని ప్రజల ప్రశ్న. బూజుపట్టిన ఈ పాతపద్ధతులను పోలీస్ వ్యవస్థ చెప్పడం అవసరం. ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒకటిరెండు మోటార్లు ఇచ్చి, పెట్రోలు ఖర్చు భరించగలిగితే పోలీస్ మరికొంత ఎక్కువగా గస్తీ తిరగడానికి అవకాశముంటుంది.

చివరగా ఒకమాట— ధృవపడందే పుకార్లనమ్మి భయపడటం, ప్రతి విషయం రాసుతో ప్రచారం మంచిదికాదు.

## జిల్లావార్తలు

(6వ పేజి తరువాయి)

పోలీసులు మరచిపోయుంటారు కొమ్మనే దీ హాలోకాటో ఆ లారీ మళ్ళ వెం కటగిరి రూట్‌లో పోతుంతిందట;

# విద్యానగర్‌లో రెండు హత్యలు

విద్యానగర్‌లో ఈ రోజు (26 తేది) మధ్యాహ్నం రెండు హత్యలట. పూర్తి వివరాలింకా తెలియలేదు. ఇంజనీరింగ్ కాలేజి హాస్టల్లో సర్వరుగా పనిచేస్తున్న సీను అనే యువకుడు విద్యార్థులెక్కిగంతా చేస్తూ • నభ్యంగా ప్రవర్తిస్తుండేవాడట. ఎన్‌బికెఆర్ కాలేజి యూనియన్ సెక్రెటరీ శ్రీనివాసులు ఈ రోజు మధ్యాహ్నం ఆ సర్వర్ ఇంటికి వెళ్ళి మందలించబోయాడట. ఇద్దరికీ ఘర్షణ చెలరేగినట్టుంది.

ఆ ఘర్షణలో సర్వర్ వున్నట్టుండి చురకత్తితో శ్రీనివాసుల్ని పొడిచాడట. శ్రీనివాసులు వెంటనే రాయితో సర్వర్ నెత్తిన బలంగా బాదాడట. ఇద్దరూ అక్కడే చనిపోయారు.

పోలీసు దర్యాప్తు చేస్తూంది.

దాలాయపల్లె పోలీసులు అటుమక్కన వేసుకున్నారు.

(6వ పేజి తరువాయి)

చేరారు. వాళ్ళలో పెంకటలక్ష్మమ్మ అనే 80 ఏళ్ళ ముసలామె 22 తేదీ చనిపోయింది.

ఆ ప్రమాదదృశ్యం చూస్తే ఆశ్చర్యం కల్గుతుంది. కాని చిత్తు చిత్తు అయిలో వుంది అందులో ఒక్కరైనా చచ్చి బయటపడిపోలేదటా ఆశించింది. రాత్రి 12 గంటలప్పుడు జరిగింది ప్రమాదం. డ్రయివర్ను అరెస్టుచేశారు.

## మరణాలు

ఇందుకూరుపేట తాలూకా గంగపట్నం కరణం శ్రీ చిల్లర వెంకు నరసింహం (82) 19 తేదీ మరణించారు. ఆరవయ్యేళ్ల కరణీకం చేసి రెవిన్యూశాఖలో కాకలు తీరిన అనుభవజ్ఞానిపించు కొన్నాడు. వివాదరహితుడు, గంగపట్నం పరిసర గ్రామాల్లో అందరికీ తలలో నాలుకమాదిరి వుండేవాడు. 'జమీన్‌రైతు'కు ప్రారంభం



నుంచి పాఠకుడు. మా తొలి చందాదారుల జాబితాలో మూడవవాడు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె.

● ○ ●

విద్యాధికుడు, సంస్కారవంతుడు అయిన కావలి మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ బాబ్జీ తండ్రి నయ్యర్‌సాహెబ్ (67) 23 తేది కావలిలో కాలధర్మం చెందారు; నయ్యర్‌సాహెబ్ స్వగ్రామం మహమ్మదాపురం.

తండ్రిని కోల్పోయిన బాబ్జీకి మా సంతాపం తెలియజేస్తున్నాము.

## నీటిమట్టం

| | |
|---|---|
| కలిగిరి రిజర్వాయరు | 19.0 అ. |
| సర్వేపల్లి ,, | 8 1 అ. |
| నెల్లూరు చెరువు | 14.2 అ. |

నెల్లూరు ఆనకట్టవద్ద ప్రవాహం 1060 క్యూసెక్కులుంది.

చిత్రలో చినుకులేదు; స్వాతి అంతే నేమో అనిపిస్తుంది. వాతావరణం ఇట్లనే ప్రతికూలంగావుంటే మొలగొలుకులు పీరు తక్కువకావచ్చు.

## నెల్లూరు బజారు

మొలగొలుకులు (పుట్టి) రు. 1400-00 నుంచి 1450-00 దాకా


ఆటోమాటిక్ జెరాక్స్

అతితక్కువ ఖర్చుతో పీలు అవసరమైన సైజులలో సర్టిఫికేట్లు, మార్కుల లిస్టులు, దస్తావేజులు, డిగ్రీలు నిముషమునకు 20 కాపీల స్పీడుతో వెంటనే అందించగలం.

**ఆటో జెరాక్స్**

రాధాథియేటరు ఎదురు - నెల్లూరు

గ్రామ్స్: జెరాక్స్ ఫోన్స్: 3819



**గూడూరు**

మమతా నర్సింగ్ హోం

నందు ప్రతినెల

**1, 3 ఆదివారములు**

డా॥ కె. రవీంద్రనాథ్‌రెడ్డి

M. B, B. S, D L O F A G, E

చెవి, ముక్కు, గొంతు, స్పెషలిస్టు

మరియు

డా॥ సి. భాస్కరరావు

M. D, D. D.

చర్మవ్యాధుల స్పెషలిస్టు

నెల్లూరు నుండి వచ్చి

రోగులను పరీక్షించెదరు

డా॥ వై. జె. ప్రభాకరరెడ్డి

గూడూరు

పై నెలలో వచ్చు తేదులు.

4-11-84, 18-11-84



మా ఖాతాదారులకు

శ్రేయోభిలాషులకు

దీపావళి శుభాకాంక్షలు

మీకునచ్చేరీతిలో, మీకు మెచ్చేరుచులలో శాకాహార-మాంసాహార భోజనం.

రుచియాపించుట ఒకసారి విచ్చేయండి.

**హోటల్ లత**

అత్తికోట అగ్రహారం-నెల్లూరు-1


## ప్రకటన

నెల్లూరు తాలూకా కనుమూరుగ్రామ కాపురస్తుడు జంగాల శివయ్య కుమారుడు వెంకటరత్నం తెలియజేయడమేమనగా, నా తండ్రి తే 26-3-60 దీన మాచెల్లెలు గోపిశెట్టి వెంకురామయ్య భార్య అరెమ్మ పేర వ్రాయించిన రిజిస్టరు సెటిల్‌మెంటు పత్రంలోని 2వ అయిటము తోకస్థలంను మూరు 12 నం॥ క్రింద మా వల్లూ 5000 లు తీసుకొని వదరుస్థలమును మాస్వాధీనం చేసినది. అప్పటినుండి కనుమూరు దర్గావమీనముకోని వదరు స్థలం మా స్వాధీనానుభవములో వేవుంచుకున్నది వదరు స్థలమును మా చెల్లెలు ఎవరికీనూ చేయు సంకల్పములో వున్నట్లు తెలియవచ్చినది. కాబట్టి వదరుస్థలమును ఎవరైన విక్రయించుకున్న అది ఎంతమాత్రం చెల్లనేరదు.

జంగాల వెంకటరత్నం

కనుమూరు


## WANTED

Lecturers in Commerce and Management Subjects

Qualifications: M.Com., or M.B.A. or M.Com., with M.Phil.

Total Posts: 12. Part Time: 8 Posts
Full Time: 4 Posts

Salary: Rs. 600/- to 800/- per month

National Institute of Management and Technology

Opp: Dist. Telegraph Office
Near V. R. College,
Nellore-524 003 A.P.



DYANORA TV



డయనోర

రిమోట్ కంట్రోల్ సహాయంతో రంగుల టి వి

అన్ని మోడల్స్‌లో

పోర్టబుల్ బ్లాక్ & వైట్ టివి లు

స్టాకు సిద్ధంగావుంది. ఈరోజేవచ్చి తీసుకోండి.

ఆథరైజ్‌డ్ డీలర్స్

**రామకృష్ణ ఎలక్ట్రానిక్స్**

ట్రంకురోడ్డు -::- నెల్లూరు.

ఫోన్: 3919



జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా రు. 40-00

అర్థ సంవత్సరం రు. 20-00

# నూరు చిత్రాలతో చరిత్ర సృష్టించబోతున్న దాసరి!

శతచిత్ర సుందరీమణులను చూశాం. ద్విశతచిత్ర నాయకులనూ చూశాం. త్రిశతచిత్ర కళాకారులనూ ఎరుగుదుము.

కాని-

నూరుచిత్రాలను సృష్టించిన "శతచిత్ర బ్రహ్మ"ను-

తెలుగుసినిమాకాదు, తమిళ సినిమా కూడాకాదు; మొత్తం భారతీయ చలనచిత్ర చరిత్రమే ఇంతదాకా తెలియదు. అమాట కొస్తే దాదాపు పదిహేనేళ్ళలో వంద చిత్రాల నందించిన దర్శకుడు ప్రపంచ చలనచిత్ర చరిత్రలోనే కనబడడు.

అపూర్వ-అంతర్జాతీయస్థాయిలో ఒక రికార్డు నెలకొల్పిన ఘనత-దాసరి నారాయణరావుగారిది. తెలుగుదేశం, తెలుగు జాతి, మొత్తం భారతదేశం గర్వించ దగినసంగతి ఇది. గిన్నెస్ బుక్‌లో రికార్డుకాదగిన విషయంయిది.



శతచిత్ర బ్రహ్మ

పదిహేనేళ్ళక్రితం 'తాతా-మనవడు' చిత్రంతో దర్శకుడుగా పరిచయంఅయిన దాసరి నారాయణరావు 'సెంచరీ' సాధించడానికి ఇంతకాలం పట్టను. ఇప్పుడాయన అంగీకరించిన చిత్రాలన్నీ పూర్తయితే 'శత మానం భవతి....' అయిపోతే!

మొన్న 'బ్రహ్మముడి' ప్రారంభిస్తూ దాసరి అన్నారు- తన నూరో చిత్రం 'సృష్టి' అని. ఇప్పటికే ఆకపై చిత్రాలున్నాయి- తెలుగు, హిందీ, అవన్నీ పూర్తి చేసి, శతచిత్రంగా 'సృష్టి' ప్రారంభిస్తానని; అదొక కొత్తసృష్టి కాబోతుందని అయనన్నారు.

ఒకే ఒకతను సినిమా చరిత్రలో నూరుచిత్రాలకు దర్శకత్వం వహించిన

—తరువాయి 11 వ పేజీలో

# శాసనమండలికి రావు గోపాలరావు- ఇది దేనికి గుర్తింపు?

రావు గోపాలరావును శాసనమండలి సభ్యుడుగా నామినేట్ చేశారు. ఈగౌరవం పొందిన సినీనటుడు ఈయనే. మన సినీ రాజకీయ రంగాలమధ్య అప్పుడప్పుడు సంకోచం. రాజాదేవిం ఇటున్నవారు అటువెళ్ళడం, అటున్నవారు ఇటురావడం లేకపోలేదుగానీ, ఒక సినీనటుడ్ని శాసన మండలి సభ్యుడుగా గవర్నరు నామినేట్ చేయడం ఇదే ప్రథమం. లోగడ బి. యన్. రెడ్డిగారు కొంతకాలం శాసన మండలిలో నామినేటెడ్ సభ్యులుగా వున్నారు.

ఇంతటిగౌరవం పొందిన రావుగోపాలరావును అభినందిస్తున్నాము. ఐతే ఈ నియామకంవెనుక రాజకీయ కారణాలు తప్ప మరేవీ లేవన్న విషయాన్ని కూడా మనం ఇక్కడ మరచిపోకూడదు. గోపాలరావుకంటే ఎందరో కాదీసీరంగం మంచి శాసనమండలి సభ్యుడుగా నామినేట్ కాదగినంతటి ప్రముఖుడా? అంటే ప్రతిభావంతుడా? అంతటి ప్రజ్ఞాదురీణుడా? తెలుగు సినీపరిశ్రమకు శాసన మండలిలో ప్రాతినిధ్యంవుండాలి: ఈ రంగానికి చెందినవారి సలహాలు సూచనలు ప్రభుత్వానికి అవసరం అని

—తరువాయి 11 వ పేజీలో

## పేలని జంధ్యాల మార్కు హాస్యం

# రావూగోపాల్రావూ

బాలాకాలంక్రితం ఒక ఇంగ్లీషు సినిమావచ్చింది. అన్నో మేధావులైన డాక్టర్లు యిద్దరికి అవకాశమువేసి ఒకరిమెదడు మరొకరి తలలో పెట్టి కొద్ది రోజులతర్వాత వారిని హాస్పిటలునుంచి పంపేస్తారు. శరీరాల్లో మార్పులేక పోయినా మెదడు మార్పిడివల్ల ఇతను అతనుగాను, అతను ఇతనుగాను ప్రవర్తిస్తారు. వారికుటుంబ సభ్యులకు వారి ప్రవర్తన తిక్కతికగిస్తుంది. వారి ఆఫీసుల్లో వారివలనగడబిడ ఎక్కువైంది. కుటుంబసభ్యులెవరైంది తెలియక మొదట్లో తప్పటడుగులువేస్తారు; ఇలా యింటాబయటా వారి విచిత్రప్రవర్తనలో హాస్యం సృష్టింపబడుతుంది.

ఇప్పుడు జంధ్యాల తన దర్శకత్వంలో తయారైన "రావూ గోపాల రావూ"-చిత్రంపై ఆంగ్లచిత్రానికి అనుకరణ అని వారు అంగీకరించకపోయినా ఆ యిరుసుమీదనే ఈచిత్రం నడిచిందని చెప్పాలి. ఇందులో మెదడు మార్పిడికి బదులు మన భూమాలు చెత్తరావరణానికి తగ్గట్లు పరకాయప్రవేశాన్ని ఉపయోగపెట్టుకున్నాడు దర్శకుడు.

రావూగోపాలరావు (రావుగోపాలరావ్) ఒక చరిత్రామూర్తార. ఇతనికి మతిమరుపెక్కువ. భార్య పేరుగాని, తన యిద్దరు కుమారులు, ఒక కుమార్తె పేర్లుగాని జ్ఞాపకముండవు. ఏవేవో పేర్లతో వారిని పిలుస్తుంటాడు. ఇలాంటి మతి మరుపు బిడ్డాయి; పరకాయ ప్రవేశం సాధించాలని తాళపత్ర గ్రంధాలు తిరగేస్తుంటాడు. చివరకు సాధిస్తాడు తన కాలేజీలో చదివే కుర్రవాడు రామారావు

గిద్దలూరు గోపాలరావు

(చంద్రమోహన్)రామా ఒకరిలోకి మరొకరు పరకాయప్రవేశంచేస్తారు. గోపాలరావు, రామారావుగాను, రామారావు గోపాలరావుగాను, ప్రవర్తిస్తారు. వీరిద్దరూ వారికుటుంబసభ్యులకు మారిన మనుషుల్లా కనిపిస్తారు. లైటుగానా వారి సహచరులకు వీరిద్దరిచర్యలు విడ్డూరంగా కనుపిస్తాయి.

రామారావు తనక్లాస్‌మేట్ శారదను (ముచ్చర్ల అరుణ) ప్రేమిస్తుంటాడు. పరకాయ ప్రవేశంజరుగుతున్న మూస్తారు, రామారావుకుమధ్య శారద పెళ్లి తిరస్కారిగా అవుతుంది. ఇలాకొన్ని హాస్యసన్నివేశాలు జరిగినతర్వాత రామారావు, శారద పెండ్లి నిశ్చయమవుతుంది. ఎవరికివారా

—తరువాయి 11వ పేజీలో







ఇదిగో! క్రొత్త

ప్రెస్టేజ్

ఫోన్: 4212

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి నెల్లూరు




PHILIPS All Types of RADIO'S - STEREO'S - TWO-IN-ONES Readily Available -

★ ★

CONTACT : Authorised Main Dealer :

REDDY & REDDY


Trunk Road, Nellore

Ph. : off. 3668 - res: 5003

లైఫ్‌బాయ్ ఎక్కడో ఆరోగ్యం అక్కడ

లైఫ్‌బాయ్ అంటేనే ఆరోగ్యం. రోజంతా పనితో పోరాటి అలసినప్పుడు, మీరు ఉత్సాహంగా ఆట ఆడినప్పుడు లైఫ్‌బాయ్‌తో స్నానాన్ని మించినది లేదు. మీ అలసటను పోగొట్టి మీకు మళ్లీ తాజాగా ఆరోగ్యంగా ఉన్న అనుభూతిని యిస్తుంది.






లైఫ్‌బాయ్ మురికిలోని క్రిములను వదలగొడుతుంది

# ఇదీ సింహపురి

(4 పేజి కొరవ)

[illegible]

## చిత్రసమీక్ష

(9 వ పేజి కొరవ)

[illegible]

## దాసరి

(9 వ పేజి కొరవ)


[illegible]

## శాసనమండలి సభ్యత్వం

(9 పేజీ కొరవ)

[illegible]


ALLWYN REFRIGERATORS WITH HITACHI Compressors




REDDY & REDDY TRUNK ROAD, NELLORE. Phone: 3666


## విరూరు గ్రామపంచాయితీ

## టెండరు నోటీసు

కావలి తాలూకా విరూరు గ్రామంలోని ఈ క్రింది పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. 2-11-84 తేది మధ్యాహ్నం 3 గంటల వరకు తీసుకొనబడి అదేరోజు 4 గంటలకు హాజరైన టెండరు దార్ల సమక్షమున తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు పంచాయితీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | ఎస్టిమేటు | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచినీటి పథకం షెడ్డు రిపేరు పైప్‌లైన్ వేయుట | రూ. 10000/- | 250/- |
| 2) | పంచాయితీ బిల్డింగ్ రిపేరు కిటికీలు, స్లాబు రిపేరు | 10000/- | 250/- |
| 3) | బంటెంపాడులో వర్షపు తొట్టి, ప్రహరీ గోడ కట్టుట, రేకుల షెడ్డు వేయుట | 10000/- | 250/- |
| 4) | హరిజనవాడలో హాండ్ పంపు వేయుట | 1500/- | 50/- |
| 5) | అరుంధతీపాలెం (అక్కపాలెం) హాండ్ పంపు వేయుట | 1500/- | 50/- |

చిర్రా విజయనారసింహారెడ్డి

ప్రెసిడెంట్-పంచాయితీ


దేవరాయ ఏజన్సీస్

H.O. పొగతోట, నెల్లూరు ఫోన్

బ్రాంచి: ట్రంకురోడ్, నెల్లూరు

స్టాకిస్ట్స్

ఏసిసి సిమెంట్


## స్థలం అమ్మబడును

నెల్లూరు వేదాయపాళెం, సింహపురి సెంటర్ వద్ద మెయిన్ రోడ్డుకు సమీపం 77 అంకణముల ఖాళీస్థలం అమ్మబడును.

వివరములకు

బి. సుబ్రహ్మణ్యం

L. I. C. కాలని

దర్గామిట్ట, నెల్లూరు, ఫోన్: 5635

## ప్రకటన

స్వర్గీయ శ్రీ పెళ్లేటి వెంకటసుబ్బారెడ్డి గారు వారి ఆస్తి, సమిష్టి కుటుంబముగా యుండగా, ఆ ఆస్తి మూడు సమభాగములుగా వారి భార్య అయిన శ్రీమతి కమలమ్మ, కుమారులు శ్రీ పెళ్లేటి వెంకటరామరెడ్డి, శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి అనుభవిస్తూ వచ్చినారు. తదుపరి శ్రీమతి పెళ్లేటి కమలమ్మగారు, తే 27-10-76 న ఒక రిజిష్టరు వీలునామా మూలకముగా ... తేది 26-12-81 న స్వర్గస్థులైరి ... 

[illegible]

ఇట్లు

యం. రమేష్‌రెడ్డి

బి. ...

బి.ఏ. బి.ఎల్., ... నెం. 1

నెల్లూరు

